క్లుప్తంగా

నేడు ఉచిత వైద్య శిబిరం

గుడ్లూరు: మండలంలోని జాతీయరహదారి పక్కన చేవూరు వద్ద ఉన్న రామదూత ఆశ్రమం లో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చనున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు నారాయణ సూపర్ స్పెషాలిటీ వైద్య శాల ఆధ్వర్యంలో గుండె సంబంధిత, కీళ్లు, ఎముకలు, కంటి, సాధారణ వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు, ఉచిత ఈసీజీ పరీక్ష చేస్తామని శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

మోడల్ స్కూల్ రోడ్డు పరిశీలన



మోడల్‌స్కూల్ రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి రూరల్: స్థానిక గార్లపేట రోడ్డులో ఉన్న ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్) రోడ్డును ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ అధ్వాన్నంగా ఉన్న ఆదర్శ పాఠశాల రోడ్డును తారురోడ్డుగా మార్చేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశిం చారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున విద్యార్థులు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యగా మెటల్ రోడ్డును వేయాలని చెప్పారు. అలాగే మోడల్‌స్కూల్‌ను, వసతి గృహాన్ని పరి శీలించి సూచనలు చేశారు. అనంతరం శంఖ వరం నుంచి గార్లపేట రోడ్డును పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావు, టీడీపీ నాయకులు తమ్మినేని శ్రీని వాసులరెడ్డి, ఎస్కే ఫిరోజ్, ఎస్కే అహమ్మద్, ఎస్కే బారాయిమామ్, సురేంద్ర, శ్రీను, కొం డలు, నాగా,ఆర్‌అండ్‌బీ ఏఈ ఫిరోజ్ బాష తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో కాలువ పనులు

పుల్లలచెరువు: గ్రామంలోని కాటి వీరన్న చెరు వుకు నీరు వచ్చే కాలువ పూడిపోయింది. దీం తో చెర్వులోకి వర్షం నీరు రావడం ఆగిపోయిం ది. ఈ చెరువు ఒక్కసారిగా నిండితే మూడేళ్ల పాటు గ్రామంలో తాగునీటికి ఇబ్బంది ఉం డదు. వర్షాలు పడుతున్నా చెరువులోకి నీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలను గురించి స్థానికుడై హైదరా బాద్‌లో నివాసం ఉంటున్న విద్యాదాత పోట్లప ల్లి బాలకృష్ణ దృష్టికి గ్రామ పెద్దలైన కె.రఘు, కె. కుమార్, పి.ప్రసాద్, జి.భాస్కర్, డిష్‌చిన్నా తదితరులు తీసుకెళ్లారు. స్పందించిన బాలకృ ష్ణ తనకు తెలిసిన హైదరాబాద్‌లోని ఇంజినీ ర్లను పిలిచి కాలువను చెక్ చేసుకుని చెరువు లోకి నీరు వచ్చే విధంగా ఎలా పనులు చేయాలో ప్రణాళికలు వేసి వెళ్లారు. బాలకృష్ణ ఆధ్వర్యంలో సమారు రూ.2 లక్షల ఖర్చుతో కాలువ పనులు సోమవారం చేపట్టారు. ఈ పనులు పూర్తి అయితే కాలువ ద్వారా కాటి వీరన్న చెర్వుకు సంమృద్ధిగా నీరు చేరుతుందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని బెల్లంకొండవారిపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు గాయాల య్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. తూర్పు గంగవరం గ్రామానికి చెందిన షేక్ యాసిన్ చిలకూరిపేటకు చెందిన తన స్నేహితుడు షేక్ సుభానీతో కలిసి సోమవారం ద్విచక్ర వాహనంపై దర్శికి బయల్దేరారు. మార్గంమధ్యలో దర్శి – చీమకుర్తి ప్రధాన రహదారిలో బెల్లంకొండవారిపాలెం మలుపు వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. వెం టనే ప్రైవేట్ వాహనంలో వారిని వైద్యశాలకు తరలించారు. మరో ద్విచక్ర వాహనం కూడా ఢీకొన్నా ఎటువంటి గాయాలు కాకపోవడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు

- ఈద్గా వద్ద ప్రత్యేక దువా
- కిటకిటలాడిన మసీదులు, ఈద్గా ప్రాంగణాలు



కనిగిరి: ఈద్గా వద్ద ప్రత్యేక నమాజు, దువాలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఇతర నాయకులు



పామూరు ఈద్గావద్ద ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లింలు

కనిగిరి రూరల్: బక్రీద్ (ఈద్ అల్ అద్‌హా) పర్వది నాన్ని సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. పండుగ సందర్భంగా పట్టణంలోని ముస్లింలంతా కొత్త దుస్తులు ధరించి స్థానిక దర్గా మసీదు (చిన మసీదు) వద్దకు చేరుకుని అక్కడి నుంచి దైవ ప్రవచనాలు చదువుతూ కనిగిరి పెదచె రువు వద్ద ఉన్న ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక నమా జులు చేశారు. ఈద్గా వద్ద ముఫ్తి అబ్దుల్ కలాం, మౌలానా రబ్బానిలు మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం భగవంతునిపై తనకున్న దైవ భక్తిని చాటేందుకు తన ఒక్కగానొక్క కుమారుడైన ఇస్మాయిల్‌ను త్యాగం చేసేందుకు సిద్ధపడిన ఓ ఆధ్యాత్మిక ఘటనను గురించి వివరించారు. దీనికి ప్రతీకగా మొదలైన ఖుర్బానీ సాంప్రదాయం గురిం చి తెలియజేశారు. ప్రతి ఒక్కరు దైవం కోసం పవి త్రమైన త్యాగం చేయడానికి సిద్ధం కావాలనే సందే శాన్నిచ్చారు. బయాన్ తర్వాత ముఫ్తి అబ్దుల్ కలాం బక్రీద్ ప్రత్యేక నమాజులు చదివించారు. ఎంతో నిష్టగా దువా చేశారు. అనంతరం ముస్లింలు ఒకరి నొకరు ఆలింగనం చేసుకుని 'ఈద్ ముబారక్' తెలు పుకున్నారు. పట్టణంలో అలీ మసీద్, ఛోటి మసీద్ లలో కూడా బక్రీద్ ప్రత్యేక నమాజులను ముస్లింలు చదివారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసీన్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఎస్కే ఖాశింసాహెబ్, కమిటీ మాజీ అధ్యక్షుడు ఎస్కే అబ్దుల్ లతీఫ్, మస్తాన్ వలి, కౌన్సిలర్లు సయ్యద్ రిజ్వానా ఖాలక్, ఎస్కే జాస్మిన్ షఫీ, న్యాయవాది సుమైర్, బన్ను, వివిధ పార్టీ నాయకులు, అంజుమన్, ఈద్గా, మసీద్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ఈద్గా వద్ద దువాలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర

ఈద్గా వద్ద జరిగిన బక్రీద్ ప్రత్యేక నమాజు, దువాలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎస్కే అహమ్మద్, ఎస్కే ఫిరోజ్, పీర్ల మస్తాన్‌వలి, ఎస్కే ఖాదర్, అహమద్ బాషా, గాయం తిరుపతిరెడ్డి, తమ్మినేని శ్రీను, తమ్మినేని వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. దేవాం గనగర్, శంఖవరం, చింతపాలెం, ఏరువారిపల్లి, తాళ్లూరు, గుడిపాడు, బడుగులేరు, తురకపల్లి, గురువాజీపేట తదితర గ్రామాల్లో బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలు అధిక సంఖ్యలో హాజరుకావడంతో ఆయా గ్రామాల్లోని మసీ దులన్నీ కిటకిటలాడాయి.

పామూరు: బక్రీద్ పర్వదినాన్ని మండలంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. త్యాగానికి ప్రతిరూ పంగా నిర్వహించుకునే ఈ పండుగను పురస్కరిం చుకుని ముస్లింలు ఉపవాస దీక్షతో స్థానిక సీఎ స్‌పురం రోడ్డులోని ఈద్గా ప్రాంగణంలో, విరు వూరు రోడ్డులోని పెద్ద మసీదుతో పాటు మండలం లోని పలుగ్రామాల్లో ఉన్న మసీదుల్లో ప్రత్యేక ప్రార్థ నలు చేశారు. ఈ సందర్భంగా ఇమామ్ (మత గురువు) ముస్లింలు తోటివారిపట్ల స్నేహభావంతో మెలగాలని, ఇతరులకు శక్తికొలది సాయమందిస్తూ



సీఎస్‌పురంలో ఈద్గావద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

ఆదర్శంగా నిలవాలని సూచించారు. వైఎస్ఆర్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్.సెంట్రింగ్ చాంద్‌బాషా, వైస్ ఎంపీపీ షేక్.రషీద్, కోఆప్షన్ సభ్యుడు నాయబ్‌ర సూల్, షేక్ ఖాదర్‌బాషా, ఎంపీటీసీ షేక్.అబ్దుల్, అబ్దుల్ ఖాదర్, థమ్సప్ మహబూబ్‌బాషా, చినహా జీ, అమీరా, ముజావర్ ఖాజామొహిద్దీన్, ఎంపీటీ నాయబ్‌రసూల్, పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో బక్రీద్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నందన వనం, హనుమంతునిపాడు, వాలిచర్ల, జమాన్‌ఖా న్‌పల్లి, వీరరావుపురం, లింగంగుంట్ల, తిమ్మారెడ్డిపల్లి, కొండారెడ్డిపల్లి గ్రామాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థ నలు నిర్వహించారు. మతగురువులు ఖురాన్ చదివి ముస్లింలకు దైవ సందేశాన్ని వినిపించారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

వెలిగండ్ల: బక్రీద్‌ను పురస్కరించుకొని మండ లంలోని ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వెలి గండ్ల, మొగల్లూరు, కంకణంపాడు, చౌడవరం, జం గంనరసాయపల్లి, గండ్లోపల్లి, పి.రాళ్లపల్లి గ్రామాల్లో త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

సీఎస్‌పురం(పామూరు): ముస్లింల పవిత్ర పం డుగ బక్రీద్‌ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. త్యాగా నికి ప్రతిరూపంగా నిర్వహించుకునే ఈ పండుగను పురస్కరించుకుని ముస్లింలు ఉపవాస దీక్షతో స్థానిక డీజీపేట రోడ్డులోని ఈద్గా ప్రాంగణంతో పాటు కోవిలంపాడు, డీజీపేటలోని మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్ద మజ్ను అలి తన సందేశంలో త్యాగానికి, సేవా నిరతికి బక్రీద్ పండుగ ప్రతీక అని, ముస్లింలు ఈపండుగలను ఎంతో పవిత్రంగా భావిస్తార న్నారు. ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరికొ కరు శుభాకాంక్షలు తెలుపుకుని పేదలకు ఆర్థికసాయం చేశారు. వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, కోఆప్షన్ పఠాన్ మహబు, షేక్.ఖాజా, గౌస్, హుసేన్ పాల్గొన్నారు.

ఉలవపాడు: త్యాగాలకు ప్రతీకగా చేసుకునే పండుగ బక్రీద్‌ను ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వ హించుకున్నారు. ఉలవపాడులోని ఈద్గా వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మౌలానాలు తమ సందేశాన్ని తెలియచేశారు.అల్లా చూపిన మార్గంలో నడవాలని తెలిపారు. మండల పరి ధిలోని కరేడు, చాకిచర్ల, రామాయపట్నం గ్రామాల్లోని మసీదులలో బక్రీద్ పండుగ సందర్భం గా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

గుడ్లూరు: బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని తెట్టులో సుల్తాన్ బీబీ దర్గా, గుడ్లూరు, పోట్లూరు, కొత్తపేట, పూరేటిపల్లి గ్రామాల్లోని మసీదుల్లో ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. ముస్లింలు ఒకరు కొరకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. త్యాగా నికి ప్రతీక బక్రీదు పండుగ అని మత పెద్దలు తెలి పారు. ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని అల్లాహ్ గుర్తించిన రోజును బక్రీద్‌గా జరుపుకుంటామన్నారు.



నందనవనంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ఉలవపాడులో బక్రీద్ సందేశం ఇస్తున్న మౌలానాలు



సింగరాయకొండలో ఈద్గామిట్ట దర్గా వద్ద ప్రార్థన చేస్తున్న ముస్లింలు



తెట్టులో బక్రీద్ విశిష్టతను వివరిస్తున్న మత పెద్ద

సింగరాయకొండ: త్యాగానికి ప్రతీక అయిన బక్రీ ద్‌ను మండలంలోని ముస్లింలు సోమవారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాల వద్ద మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక ఈద్గామిట్ట, సోమరాజుపల్లి పం చాయతీ పకీరుపాలెం దర్గా వద్ద భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అవాంఛ నీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై టి.శ్రీరామ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

= టంగుటూరు: బక్రీద్ పండుగను మండలం లోని అన్ని గ్రామాల్లో ముస్లింలు ఘనంగా నిర్వ హించారు. స్థానిక ఫైర్ స్టేషన్ పక్కన ఉన్న ఈద్గా వద్ద నమాజ్ చేశారు. ఇబ్రహీం ప్రవక్త త్యాగాన్ని, ప్రవక్తల గురించి మత పెద్దలు బోధించారు. నమాజు అనంతరం స్థోమత కలిగిన ముస్లింలు ఖుర్బానీ ఇచ్చారు.

= మద్దిపాడు: మండలంలోని కాకర్ల, తంగెళ్ల, కూచిపూడి, వల్లాయపాలెం తదితర గ్రామాల్లో ముస్లింలు గ్రామ సమీపంలోని ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనం తరం ఈద్‌ముబారక్ చెప్పుకొన్నారు. ఈ సంద ర్భంగా పేదలకు ఖుర్బానీ ఇచ్చారు.



టంగుటూరులో ఈద్గా వద్ద నమాజ్ ...

ఆంజనేయా పాహిమాం



అలంకరణలో అభయాంజనేయస్వామి, సువర్చలాదేవి



పూజలందుకుంటున్న అభయాంజనేయస్వామి

- వేడుకగా పదహారు రోజుల ఉత్సవం

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు శ్రీఅభ యాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం భక్తులు విశేష పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సోమవారం పద హారు రోజుల పండగ నిర్వహించారు. అభయాంజ నేయస్వామి, సువర్చలాదేవి విగ్రహాలను ప్రత్యేకం గా అలంకరించి భక్తుల జయజయధ్వానాల నడుమ ఏకాంత సేవ, పనావు ఉత్సవం నిర్వహిం చారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నైవే ద్యాలు సమర్పించారు. భజనల అనంతరం భక్తు లకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మార్కాపురాన్ని అభివృద్ధి చేస్తాం

- ఎంపీ మాగుంట



మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

మార్కాపురం: మార్కాపురాన్ని జిల్లా చేయడం తోపాటు వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేస్తామని ఎం పీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. సోమ వారం సాయంత్రం పట్టణంలోని ప్రముఖ పారి శ్రామికవేత్త వెన్నా పోలిరెడ్డి నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలు త్వరలో అమలు కానున్నాయని చెప్పారు. మార్కా పురం ప్రాంత అభివృద్ధిలో తానూ భాగస్వామినవు తానన్నారు. ఎమ్మెల్యే కందుల సోదరుడు రామిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ డీవీ కృష్ణారెడ్డి, పోలిరెడ్డి, పరమేశ్వరరెడ్డి, వెన్నా నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగార్పమ్మ కొలుపులు



విశిష్ట అలంకరణలో నాగార్పమ్మ, బొల్లావులు



పూజల్లో పాల్గొన్న నాయకులు, భక్తులు

పామూరు: మండలంలోని బోడవాడలో గ్రామదే వత నాగార్పమ్మ కొలుపులు సోమవారం ఘనం గా నిర్వహించారు. ఈసందర్భంగా నాగార్పమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు పొంగళ్లను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థాన కమిటీ ఆధ్వ ర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం చేశారు.

కార్యక్రమంలో దద్దాల మాలకొండయ్య, దొడ్డా నాగభూషణం, నరసింహ, వెంకటరత్నం, యలమంద, దండిబోయిన నరసింహ, ఆవుల నరసింహారావు పలువురు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేత మృతికి బూచేపల్లి నివాళి



నివాళులర్పిస్తున్న బూచేపల్లి

దర్శి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంగిరెడ్డి పాలెం యలమందారెడ్డి తండ్రి, మాజీ ఎంపీటీసీ కోటి రెడ్డి మృతికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెం కాయమ్మ, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రె డ్డిలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బొట్లపా లెంలో వారి నివాసంలో ఆయన తండ్రి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబా నికి అండగా ఉంటామని బూచేపల్లి హామీ ఇచ్చారు.

వైభవంగా శ్రీనివాస కళ్యాణం



అభిషేకాలు నిర్వహిస్తున్న అర్చకులు



ప్రత్యేక పూజల్లో ఆలయ కమిటీ సభ్యులు



కళ్యాణం నిర్వహిస్తున్న ఉభయదాతలు అనిల్ దంపతులు

పొదిలి: స్థానిక శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆల యంలో జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి సందర్భంగా సోమవారం శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీకాంత్ భట్టర్, ప్రధాన సలహాదారులు మురళీ కృ ష్ణాచార్యులు ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణ ఉభయదాతలు వరికుంట్ల అనిల్‌కుమార్, లక్ష్మీ సురేఖ దంప తుల చేతుల మీదుగా విశేష అభిషేకాలు, కళ్యాణోత్సవం సాగాయి. అనంతరం భక్తులకు స్వామి వారి కళ్యాణ అక్షతలు, తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. ఆలయ కమిటీ సభ్యులు శ్రావణి వెంకటేశ్వర్లు, యక్కలి శేషగిరిరావు, సాని కొమ్ము శ్రీనివాసరెడ్డి, వెలిశెట్టి నారాయణ, ఎస్.నాగేశ్వరరావు, పెరుమాళ్ల భాస్కరరావు, మేడా నరసింహారావు, సామి రాజా, మాజీ ఎంపీపీ వెలిశెట్టి విజయగౌరి, బొగ్గవరపు లక్ష్మి, కుమారి, రామాపురం కోటేశ్వరరావు పాల్గొన్నారు.